E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

31-3-2025 సోమవారం | పేజీలు-6 | హైదరాబాద్

ekaburu.com




## ఈ ఏడాదే కేసీఆర్ సీఎం

### పంచాంగ శ్రవణంలో భవిష్య వాణి



**ఈ-కబురు :**
ఈ ఏడాది రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌దే విజయమని పంచాంగకర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. కేసీఆర్‌కు ఈ ఏడాది సానుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు. కుజుడు నీచ స్థానంలో ఉన్నాడు కాబట్టి ఈ ఏడాది రైతులను పట్టించుకునే స్థితి ఉండదు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు నామమాత్రంగానే ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది. కుజుడు వ్యయ స్థానంలో స్తంభింపడి ఉన్నాడో.. కొద్దిరోజుల తర్వాత పోలీసు వ్యవస్థకు అధికారాలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరి వరకు కూడా ప్రభుత్వం చెప్పుచేతుల్లోనే అధికార దుర్వినయోగం అవుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జాగ్రత్తగా ఉండాలి.. కొత్త పెట్టుబడులు పెట్టకూడదు. సంవత్సరాంతంలో కొంత మెరుగుపడే అవకాశం ఉంటుంది.' అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. ఈ రాశికి ఆదాయం 8, వ్యయం 2, రాజపూజ్యం 7, అవమానం 3 ఉందన్నారు. ఆశ్లేష నక్షత్రం, కర్కాటక రాశిలో కేసీఆర్ జన్మించారని.. మేష లగ్నం, బృహస్పతి ద్వితీయ స్థానంలో, శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడని చెప్పారు. బృహస్పతి వ్యయంలో ఉన్నప్పటికీ అష్టమ స్థానంలో ఉన్న శనైశ్చరుడి ఇబ్బంది పోతుందని అన్నారు. ఫలితంగా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం పట్టడానికి అవకాశం ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీది ధనుస్సు రాశి అని చెప్పారు. ఈ ఏడాది పార్టీపై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బృహస్పతి సప్తమి స్థితిలో ఉన్నాడు కాబట్టి.. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి వరకు ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని స్పష్టం చేశారు. కానీ రాజులు ఎన్నికలు పెట్టేందుకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. వారి రాజ్యాధికారం కాపాడుకునేందుకే తాపత్రయ పడాల్సి వస్తుందన్నారు. కోర్టులు ముందుకొచ్చి మొట్టికాయలు వేస్తేనే ఎన్నికలు పెట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. కాబట్టి ఈ ఏడాదిలో వీలైనంత ఎక్కువగా ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి అని చెప్పారు. ఈ రాశికి ఆదాయం 14, వ్యయం 2 రాజపూజ్యం 6, అవమానం 6గా ఉంటుందని తెలిపారు. అయితే ఇన్ని రోజులు మంచి స్థితిలో ఉన్న బృహస్పతి మే 14 రోజున స్థాన చలనం చెందుతాడని చెప్పారు. అప్పటి నుంచి పదవీగండాలు ఎక్కువయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.



### తెలంగాణలో తొలిసారిగా

# సన్నబియ్యం పంపిణీ



- మిల్లర్ల దందాపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు.
- ఉగాది రోజున తెలంగాణలో సన్నబియ్యం పథకం ప్రారంభం.
- కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి.
- రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం అందజేస్తున్న ప్రభుత్వం.
- సన్నవడ్లపై రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం.
- త్వరలో కొత్త రేషన్‌కార్డుల మంజూరు ప్రారంభమవుతుందని మంత్రి ఉత్తమ్

**రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు.**

**ఈ-కబురు, హుజూర్‌నగర్:**
ఉగాది రోజున సన్నబియ్యం పంపిణీని ప్రారంభించడం సంతోషకరంగా ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీమంతులు తినే సన్నబియ్యం పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. "రూ.1.90కే పేదలకు కిలో బియ్యం ఇవ్వాలని మొదట కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి భావించారు. ఎన్నికల తర్వాత తరువాయి 2లో



**గవర్నర్‌తో ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి భేటీ.. కేబినెట్ విస్తరణపై కీలక చర్చ!** 2లో



**లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా 'ఫ్యూచర్ సిటీ': సీఎం రేవంత్‌రెడ్డి**



**'ఒప్పందం కుదుర్చుకోండి.. లేకపోతే బాంబు దాడులే!'.. ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక** 3లో

## భాజపా విధానాలతో సంక్షోభంలో బ్యాంకింగ్

కేంద్రంలోని భాజపా సర్కారు అనుసరిస్తున్న ఆశ్రిత పక్షపాతం, నియంత్రణ వ్యవస్థల దుర్వినియోగం వంటి విధానాలు భారత బ్యాంకింగ్ వ్యవస్థను సంక్షోభంలోకి నెడుతున్నాయని లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు.



3లో



**ఆటవిక రాజ్యం కావాలా అభివృద్ధి కావాలా? : అమిత్ షా** 3లో

## మోదీ పర్యటన వేళ.. 50 మంది నక్సలైట్ల లొంగుబాటు..!

**బిజాపూర్‌లో 50 మంది నక్సలైట్లు లొంగిపోయారని పోలీసులు వెల్లడించారు.**



**ఈ-కబురు:**
ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో పెద్ద సంఖ్యలో నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మొత్తం 50 మంది మావోయిస్టుల్లో 14 మంది తలలపై రూ.68 లక్షల రివార్డు ఉన్నట్లు ఆదివారం పోలీసులు వెల్లడించారు. మరి కొన్ని గంటల్లో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో పర్యటించడానికి ముందు ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం.

ఈ 50 మంది నక్సలైట్లు తమ వద్ద ఉన్న ఆయుధాలతో రాష్ట్రంలోని సీనియర్ అధికారులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఎదుట లొంగిపోయినట్లు సీనియ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. "మావోయిస్టు ఉద్యమంలో విభేదాల కారణంగా 50 మంది నక్సలైట్లు లొంగిపోయారు. వీరిలోని ఆరుగురిలో ఒక్కొక్కరి తలలపై రూ.8 లక్షలు.. ముగ్గురికి రూ.5 లక్షల రివార్డులు ఉన్నాయి. మరో తరువాయి 3లో








**టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల**

### పుతిన్ కారులో భారీ పేలుడు..

## జెలెన్స్కీ భవిష్యవాణి నిజమేనా?





**ఈ-కబురు :**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు చెందిన అధికారిక కార్లలో అత్యంత లగ్జరీ కారు లిమోజిన్‌లో భారీ పేలుడు సంభవించింది. మాస్కో నడిబొడ్డున జరిగిన ఈ ఘటన రష్యా అధ్యక్షుని భద్రతపై పలు అనుమానాలు రేకెత్తిస్తోంది. ఈ ఘటనతో ప్రపంచ నేతలంతా ఉలిక్కిపడ్డారు. 'ది సన్' తెలిపిన వివరాల ప్రకారం పుతిన్‌కు చెందిన ఈ అత్యంత ఖరీదైన కారు లుబియాంకాలోని ఎఫ్ఎస్‌బీ ప్రధాన కార్యాలయం సమీపంలో కాలిపోతూ కనిపించింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కారు ఇంజిన్ నుండి మంటలు

## మయన్మార్‌లో.. మృతదేహాల దుర్గంధం..

# సన్నగిల్లుతున్న 'సజీవ' ఆశలు

**భూకంపం వచ్చి రెండు రోజులు గడుస్తున్న నేపథ్యంలో శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి పరిస్థితిపై ఆందోళన కొనసాగుతోంది.**



**ఈ-కబురు:**
మయన్మార్‌లో భూకంప విలయంలో మరణించిన వారి సంఖ్య 1700 దాటింది. వేలాది మంది శిథిలాల కింద చిక్కుకుపోగా.. వారిని రక్షించేందుకు పెద్దఎత్తున సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భూకంపం వచ్చి రెండు రోజులు గడుస్తున్న నేపథ్యంలో శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి పరిస్థితిపై ఆందోళన కొనసాగుతోంది. తమవారు తరువాయి 3లో




## దేశ సంస్కృతికి ఆరెస్సెస్ ‘మహావృక్షం’: ప్రధాని మోదీ

**ప్రపంచవ్యాప్తంగా భారత సంస్కృతి ప్రతిబింబిస్తోంది: ప్రధాని మోదీ మన్‌కీ బాత్ 120వ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.**

**ప్రధాని నరేంద్ర మోదీ నేడు నాగ్‌పుర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు.**

**ఈ-కబురు,:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను దేశ అజరామర సంస్కృతికి మహావృక్షంగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన నాగ్‌పుర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా. హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు కేబీ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోల్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం 1956లో డా.బీఆర్ అంబేడ్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించిన ‘దీక్షభూమి’ని సందర్శించారు. అదేవిధంగా మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్‌కు శంకుస్థాపన చేశారు.‘‘భారత సంస్కృతి, ఆధునికీకరణకు ఆరెస్సెస్ మర్రిచెట్టులాంటిది. ఈ సంస్థ సేవకు పర్యాయపదం. సంఘ్ కార్యకర్తలు వివిధ రంగాల్లో నిస్వార్థంగా పనిచేస్తున్నారు. గత వందేళ్లలో ఆరెస్సెస్ చేసిన తపస్సు.. దేశం ‘వికసిత్ భారత్’ దిశగా సాగుతున్న తరుణంలో ఫలాలు ఇస్తోంది. రాజ్యాంగానికి 75 ఏళ్ల వేడుక వేళ.. ఆరెస్సెస్ వందేళ్లు పూర్తి చేసుకుంటోంది’’ అని ప్రధాని మోదీ అన్నారు. సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ మాట్లాడుతూ.. నిస్వార్థ సేవ అనేది తమ సిద్ధాంతమని తెలిపారు. ప్రజలకు సరైన ఆరోగ్య సౌకర్యాలు లేకపోవడం మంచిది కాదని, అందువల్ల.. మాధవ్ నేత్రాలయలో ఆరెస్సెస్ వాలంటీర్లు పేదలకు సేవలందిస్తున్నారని చెప్పారు. డా.బీఆర్ అంబేడ్కర్ ‘దీక్షభూమి’ని సామాజిక న్యాయం, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించే చిహ్నంగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత కలలుగన్న దేశాన్ని సాకారం చేసేందుకు మరింత కష్టపడి పనిచేయాలనే ప్రభుత్వ నిబద్ధతను చాటిచెప్పారు. అభివృద్ధి చెందిన, సంఘటిత భారత్‌ను నిర్మించడమే.. అంబేడ్కర్‌కు నిజమైన నివాళి అని తెలిపారు. మోదీ చివరిసారిగా 2017లో దీక్షభూమిని సందర్శించారు. అదే విధంగా అటల్ బిహారీ వాజ్‌పేయీ అనంతరం ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన రెండో సిట్టింగ్ ప్రధానిగా నిలిచారు. నాగ్‌పుర్‌లోని ‘సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్’ మందుగుండు సామగ్రి కేంద్రాన్నీ సందర్శించారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ‘మన్‌కీ బాత్’ 120వ కార్యక్రమంలో ప్రధాని ఈ పండుగ ప్రాముఖ్యాన్ని వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తనకు ఉగాది శుభాకాంక్షలు అందాయని తెలిపారు. భారత్‌లోని ఆయా పండుగల గురించి ఆయన ప్రసంగించారు. ‘‘భారత్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి ఆయా భాషల్లో నాకు శుభాకాంక్షలు అందాయి. బిహార్, బెంగాల్, తమిళనాడు, గుజరాత్ ఇలా ఎన్నో ప్రాంతాల నుంచి లేఖలు వచ్చాయి. ఈ రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది.. మహారాష్ట్రలో గుడి పద్వా పేరుతో నూతన సంవత్సరానికి ప్రజలు ఆహ్వానం పలుకుతున్నారు. మరి కొన్ని రోజుల్లో అస్సాంలో రొంగాలి బిహు, బెంగాల్‌లో పొయిలా బోయిషాఖ్, కాశ్మీర్‌లో నవ్రేహ్ వేడుకలు చేసుకుంటారు. మన దేశం భిన్నత్వంతో కూడుకుంది’’ అని ప్రధాని పేర్కొన్నారు. ‘‘వేర్వేరు ప్రాంతాల్లో పండుగలను రకరకాలుగా నిర్వహిస్తారు. అయినప్పటికీ భారత్ భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటుంది. మన ఐక్యతను ఇలాంటి ప్రత్యేక సందర్భాలు చూపిస్తాయి. మనమంతా కలిసికట్టుగా ముందుకు వెళ్లే మార్గంలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేస్తూనే ఉండాలి’’ అని ఆకాంక్షించారు. ఇటీవల మారిషస్ పర్యటనను మోదీ గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో భారతీయ సంస్కృతి ప్రతిబింబిస్తోందని అన్నారు. మరో స్టాండప్ కమెడియన్ అసభ్యకర వ్యాఖ్యలు.. విమర్శిస్తున్న నెటిజన్లు‘‘మారిషస్‌లోని గీత్ గవాయ్ ప్రదర్శన నన్ను ఆకట్టుకుంది. అక్కడి జరిగే ప్రదర్శనలు చూస్తే మన భారత మూలాలు ఇంకా ఉన్నాయని అవగతం అవుతోంది. ఎలాంటి తుపాను వచ్చినా మనల్ని నాశనం చేయలేదు. సుమారు 200 ఏళ్ల క్రితం భారత్ నుంచి ఎంతో మంది కార్మికులుగా మారిషస్ వెళ్లారు. కాలక్రమేణ చాలా మంది అక్కడే స్థిరపడ్డారు. వారికంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. భారత్ మూలాలను కాపాడుతున్నారు. అదేవిధంగా గయానాలో కూడా చౌతల్ ప్రదర్శన అద్భుతంగా అనిపించింది. ఫిజి, సురినామ్‌లలో కూడా భారతీయ సంస్కృతి కనిపిస్తోంది’’ అని తెలిపిన మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది యోగా దినోత్సవం ‘వన్ ఎర్త్ వన్ హెల్త్’ థీమ్‌ను ఆయన వెల్లడించారు.

## పుతిన్ కారులో భారీ పేలుడు.. జెలెన్స్కీ భవిష్యవాణి నిజమేనా?

**మొదటి పేజీ తరువాయి**

ప్రారంభమై, వాహనం లోనికి వ్యాపించాయి.

అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు అక్కడికి సమీపంలోని రెస్టారెంట్‌లోని సిబ్బంది కారుకు అంటుకున్న మంటలను ఆర్పేందుకు ముందుకు వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజీలో వాహనం నుండి దట్టమైన నల్లటి పొగ రావడం, కారు వెనుక భాగం దెబ్బతిడాన్ని చూడవచ్చు. ఈ పేలుడుకు గల కారణం ఇంకా తెలియరాలేదని, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని ‘ది సన్’ పేర్కొంది. ఈ కారును ప్రెసిడెన్షియల్ ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షిస్తుంటుంది.

ఇదిలావుండగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్యం క్షీణిస్తోందని, ఆయన త్వరలో చనిపోతారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ వ్యాఖ్యానించారు. బుధవారం జరిగిన ఒక ఇంటర్వ్యూలో జెలెన్స్కీ ఈ విధమైన వ్యాఖ్యలు చేశారు. పుతిన్ కారు తగలబడిన ఘటన నేపథ్యంలో ఆయన మరణాన్ని జెలెన్స్కీ ముందే ఊహించారంటూ పలు కథనాలు వెలువడుతున్నాయి. కైవ్ ఇండిపెండెంట్ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం యూరోవిజన్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జెలెన్స్కీ మాట్లాడుతూ పుతిన్ త్వరలో చనిపోతారని, ఇరు దేశాల యుద్ధం కూడా త్వరలో ముగుస్తుందని అన్నారు.

## గవర్నర్‌తో ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

# కేబినెట్ విస్తరణపై కీలక చర్చ!

**ఈ-కబురు :** రాజ్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ ముగిసింది. గవర్నర్‌కు సీఎం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ భేటీలో మంత్రి వర్గ విస్తరణపై గవర్నర్‌తో చర్చించినట్లు కన్పిస్తోంది. కేబినెట్ విస్తరణపై గవర్నర్ సమయం కోరినట్లు టాక్ నడుస్తోంది. ఇక ఏప్రిల్ 3న మంత్రి వర్గ విస్తరణ ఉండే చాన్స్ ఉంది. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. ఇందులో నాలుగింటిని భర్తీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేబినెట్‌లో నలుగురికి చోటు కల్పించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

బాలుడి కిడ్నాప్‌కు యత్నం.. చితకబాదిన స్థానికులు ఉగాది తర్వాత కేబినెట్ విస్తరణ ఉంటుందని జోరుగా ప్రచారం జరుగడంతో ఆశావహులు అలర్ట్ అయ్యారు. మరోవైపు ఆశావహుల పేర్లను అధిష్టానానికి పంపినట్టు ప్రచారం జరుగుతోంది. తమ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ, లంబాడి, బీసీ సామాజికవర్గ ఎమ్మెల్యేలు గతంలో అధిష్టానానికి లేఖలు రాసిన విషయం తెలిసిందే. ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లకు తమ వినతులను మెయిల్, ఫ్యాక్స్ ద్వారా పంపారు. రా



ష్ట్రంలో మాదిగ జనాభా దాదాపు 48 లక్షల మంది ఉన్నారు. కానీ, ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. ఎస్టీ జనాభాలో లంబాడాలు అధిక శాతం ఉన్నారంటూ లంబాడాలు కూడా విస్తరణలో తమకు అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. మరి అధిష్టానం ఎవరికి అవకాశం ఇస్తుందో చూడాలి.

**కేబినెట్ విస్తరణలో భాగంగా బీసీ, ఎస్సీ, మైనార్టీ, రెడ్డి సామాజిక వర్గాలకు ఒక్కో పదవి ఇచ్చే చాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవులు దక్కని వారికి డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను ఇవ్వాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లు గాంధీభవన్ వర్గాల సమాచారం. ప్రస్తుత మంత్రి పదవి ఆశిస్తున్న వారిలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, నిజామాబాద్ నుంచి పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి సైతం తమకు అవకాశం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.**

## తెలంగాణలో తొలిసారిగా

# సన్నబియ్యం పంపిణీ

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వం మారడంతో రూ.2 కిలో బియ్యం పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. పేదలకు బియ్యం ఇచ్చేందుకు 1957లోనే రేషన్‌కార్డు దుకాణాలు ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ.

ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు సన్నబియ్యం ఇస్తోంది. అయితే, ఉచితంగా వచ్చిన బియ్యాన్ని ప్రజలు రూ.10కి అమ్ముకుంటున్నారు. మిల్లర్లు వాటిని కొని రీసైక్లింగ్ చేసి మళ్లీ రూ.50కి అమ్ముతున్నారు. పేదల నుంచి రేషన్‌బియ్యాన్ని కొన్న మిల్లర్లు రూ. కోట్లలో దందా చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితి మెరుగవడంతో రాష్ట్ర ప్రజలు సన్న బియ్యానికి మొగ్గు చూపుతున్నారు. అందుకే ప్రజల ఆకాంక్ష మేరకు రేషన్‌కార్డులపై సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టాం’’అని అన్నారు.

‘‘ ప్రజలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన గత సీఎంకు ఎప్పుడూ రాలేదు. వరి వేస్తే ఉరే అని.. గత సీఎం వరి పండించనివ్వకుండా రైతులను బెదిరించారు. ఈ ప్రభుత్వం మాత్రం సన్న వడ్లపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తోంది. సన్నబియ్యం పథకాన్ని భవిష్యత్‌లో రద్దు చేసే సాహసం ఎవరూ చేయరు. ప్రభుత్వాలు మారినా ఈ పథకం కొనసాగుతుంది. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తాం.



**కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది**

పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయలేదు. నల్గొండ జిల్లాపై పగతో ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ఏడాదికొక కిలోమీటర్ తవ్వినా పదేళ్లలో పూర్తయ్యేది. ఎస్ఎల్‌బీసీ పూర్తయితే.. నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చేది. రూ. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం నిర్మిస్తే.. అది మూడేళ్లకే కూలింది. ప్రపంచంలో ఏడోవింత అని చెప్పుకున్న కాళేశ్వరం.. కూలేశ్వరం అయ్యింది’’ అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

### సన్న బియ్యం ఇస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ: ఉత్తమ్

ఏ రాష్ట్రంలోనూ రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీ లేదని, తొలిసారిగా తెలంగాణ రాష్ట్రమే ఇస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినడం లేదన్న ఆయన.. వీటిపై ప్రభుత్వం రూ.10,600 కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. ‘‘ దొడ్డు బియ్యంపై ప్రభుత్వం కిలోకు రూ.40 ఖర్చు చేస్తోంది. అయినా ప్రజలు వాటిని తినడం లేదు. దీంతో అవి పక్కదారి పడుతున్నాయి. ఇంకొంచెం అధికధరకు కొనుగోలు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదు.ఈ ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వనుంది. ఆహార భద్రత చట్టాన్ని చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే’’ అని ఉత్తమ్ తెలిపారు.

## లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా

# ‘ఫ్యూచర్ సిటీ’: సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.**

**ఈ-కబురు,(హైదరాబాద్ ) :** ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచస్థాయిలో హైదరాబాద్‌కు గుర్తింపు తీసుకురావాలని యత్నిస్తున్నామని చెప్పారు. నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు.‘‘ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నా. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ షడ్రుచుల కలయికలా ఉంది. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలనేదే ఆయన ఆలోచన. బడ్జెట్‌లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలకు అధిక నిధులు కేటాయించాం. పెట్టుబడులు రావాలంటే శాంతి భద్రతలు అదుపులో ఉండాలి. దేశానికి తెలంగాణ ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యత్నిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ.. ప్రజలు నివసించే నగరమే కాదు.. పెట్టుబడుల నగరం. లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉంటుంది. భివృద్ధి జరుగుతున్నప్పుడు కొన్ని అడ్డంకులు తప్పవు. ఏ విధానానికీ నూటికి నూరు శాతం ఆమోదం ఉండదు.శ్రీమంతుల మాదిరే పేదలూ సన్నబియ్యం తినాలని ఆకాంక్షిస్తున్నారు. గతేడాది 1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తిని సాధించాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రం తెలంగాణ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇంత భారీగా ఉత్పత్తి జరగలేదు. సన్న బియ్యం పండిస్తే బోనస్ కూడా ఇస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 6065 శాతం మంది సన్నబియ్యం పండిస్తున్నారు’’ అని సీఎం రేవంత్ వివరించారు.



**రవీంద్రభారతిలో ఉగాది వేడుకలు..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉగాది వేడుకలను నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అర్చకులు భద్రాచలం రాములవారి కల్యాణానికి రావాలని ఆహ్వానిస్తూ కల్యాణ పత్రికను సీఎంకు అందజేశారు. పండితులు బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. ‘‘రియల్ ఎస్టేట్ రంగం తెలంగాణలో ఈ ఏడాది పరుగులు పెడుతుంది. తెలంగాణ రాష్ట్రం మిథున రాశి, పునర్వసు నక్షత్రంలో ఆవిర్భవించింది. పాలకుల మధ్య పోటీతత్వం పెరుగుతుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పాలకులు పోటీపడి పరుగులు పెట్టి పాలిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తారు. తెలంగాణలో వర్షాలకు ఇబ్బంది లేదు, పంటలు అద్భుతంగా పండుతాయి. ఎర్రరేగడి భూములు, ఎర్రటి ధాన్యాలు మంచి ఫలితాలు ఇస్తాయి. శాంతి భద్రతల విషయంలో నిరంతరం పోలీసులు జాగృతంగా ఉండి పనిచేస్తారు.

**సమృద్ధిగా పాడి పంటలు**

రాష్ట్రంలో పాడి పంటలు సమృద్ధిగా ఉంటాయి. తుపాన్లు, భూకంపాలు అప్పుడప్పుడు పలకరించవచ్చు. ఆర్థిక భారం ఎక్కువగానే ఉంటుంది. ప్రజలకు డబ్బు బాగానే సిద్ధిస్తుంది. ఈ ఏడాది ప్రజలు అత్యంత సంతోషంగా ఉంటారు. రాష్ట్రానికి రావాల్సిన డబ్బు రాకపోవడంతో కొంత ఇబ్బంది ఉంటుంది. పొరుగు రాష్ట్రాలతో నీటి విషయంలో ఇబ్బందులు వస్తాయి.. వాటిని ముఖ్యమంత్రి అధిగమిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది విద్యావ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది. విద్య, వైద్యంపై ఎక్కువగా దృష్టి పెడుతుంది. సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుంది. అనుకోని ఇబ్బందుల వల్ల అన్ని కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇవ్వకపోవచ్చు. పాలకులు ప్రజాహిత కార్యక్రమాలకు ప్రజాధనాన్ని వెచ్చిస్తారు. విదేశీ పెట్టుబడులు ఎక్కువగా తెచ్చే ప్రయత్నం చేస్తారు. రాష్ట్ర ఆదాయం బయటకు పోకుండా కాపాడే ప్రయత్నం చేస్తారు. ఈ సంవత్సరం వర్షం బాగా పడుతుంది.. కానీ పంటలు కాపాడుకోవాలి’’ అని సంతోష్‌కుమార్ శాస్త్రి పంచాంగ శ్రవణంలో పేర్కొన్నారు.



# ఆటవిక రాజ్యం కావాలా అభివృద్ధి కావాలా? :అమిత్ షా

**తమకు ఆటవిక రాజ్యం కావాలా అభివృద్ధి కావాలా అనే విషయంపై బిహార్ ప్రజలు ఆలోచించుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.**

**ఈ-కబురు:** కాంగ్రెస్, దాని మిత్రపక్షమైన రాష్ట్రీయ జనతాదళ్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. లాలు ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ బిహార్‌ను నాశనం చేశారని అన్నారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో నెలకొన్న ఆటవిక రాజ్యం కావాలా..ప్రస్తుతం చూస్తున్న అభివృద్ధి కావాలా అనే విషయాన్ని రాష్ట్ర ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. బిహార్‌లోని గోపాల్‌గంజ్ ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ..ఈ వ్యాఖ్యలు చేశారు.

కాంగ్రెస్ 65ఏళ్లలో చేయని అభివృద్ధిని నరేంద్ర మోదీ పదేళ్లలో చేసి చూపించారని కేంద్ర మంత్రి అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపిస్తే బిహార్‌ను వరదలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. లాలు ప్రసాద్ అధికారంలో ఉన్న సమయంలో తన కుటుంబసభ్యులకు పదవులు ఇప్పించడంలో బిజీగా ఉన్నారని..ప్రజల కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ అభివృద్ధి కోసం కేంద్రం రూ.9 లక్షల కోట్లు కేటాయించి.. పదమూడు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మిస్తోందని తెలిపారు. రూ. 8,000 కోట్లతో ఏడు వంతెనలను నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా బిహార్ సీఎం, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో తాను ఇంకెప్పుడూ భాజపా పొత్తును వీడనని అన్నారు. గతంలో రెండు సార్లు తప్పుడు నిర్ణయాలు తీసుకున్నానని..ఇకపై ఎన్డీయే కూటమిని వీడి మరెక్కడికీ వెళ్లే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు.



# భాజపా విధానాలతో సంక్షోభంలో బ్యాంకింగ్

**లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ**

**ఈ-కబురు, దిల్లీ:**
కేంద్రంలోని భాజపా సర్కారు అనుసరిస్తున్న ఆశ్రిత పక్షపాతం, నియంత్రణ వ్యవస్థల దుర్వినియోగం వంటి విధానాలు భారత బ్యాంకింగ్ వ్యవస్థను సంక్షోభంలోకి నెడుతున్నాయని లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా జూనియర్ ఉద్యోగులు పని ఒత్తిడిని, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనాల్సి వస్తోందని అన్నారు. తన 'బిలియనీర్ మిత్రుల' కోసం కేంద్ర సర్కారు రూ.16 లక్షల కోట్ల రుణాలను రద్దుచేయడం వంటి ఆర్థిక అసమర్థ నిర్ణయాలతో నిజాయతీగా పనిచేసే వేల మంది వృత్తి నిపుణులు ఇబ్బందులు పడినట్లుగా తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంకుకు చెందిన మాజీ ఉద్యోగుల ప్రతినిధి బృందం శుక్రవారం తనను కలిసిన వీడియోను రాహుల్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్థిక విధానాల దుర్వినియోగంతో ఇబ్బందులు పడుతున్న ఇటువంటి శ్రామిక తరగతి నిపుణుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని.. పని ప్రదేశంలో వేధింపులు, దోపిడీని అంతం చేస్తామని రాసుకొచ్చారు. ప్రయివేటు రంగ బ్యాంకుల్లో ఇటువంటి అన్యాయాలు ఎదుర్కొంటున్న మిగతా ఉద్యోగులు కూడా తనను సంప్రదించాలని రాహుల్ కోరారు.




# టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది.**

**ఈ-కబురు,హైదరాబాద్:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో దీన్ని అందుబాటులో ఉంచింది. గతేడాది అక్టోబర్‌లో గ్రూప్1 పరీక్షలు నిర్వహించిన టీజీపీఎస్సీ.. ఈ ఏడాది మార్చి 10న ప్రొవిజినల్ మార్కులు విడుదల చేసింది. తాజాగా జనరల్ ర్యాంకింగ్ జాబితాను అందుబాటులోకి తీసుకొచ్చింది.





# మయన్మార్‌లో.. మృతదేహాల దుర్గంధం..

# సన్నగిల్లుతున్న 'సజీవ' ఆశలు

మొదటి పేజీ తరువాయి

సజీవంగా ఉండొచ్చనే ఆశతో అనేకమంది తమ చేతులతోనే శిథిలాలను తొలగిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇంకా అనేక ప్రాంతాలకు సహాయక బృందాలు చేరలేదని సమాచారం. దీంతో మృతుల సంఖ్య భారీగా ఉండొచ్చని అంచనా. మరోవైపు.. మృతదేహాల దుర్గంధం మొత్తం వ్యాపిస్తున్నట్లు సమాచారం.

**చేతులతోనే గాలింపు..**
మయన్మార్‌లో 7.7 తీవ్రతతో వచ్చిన భూకంపం అనేక నగరాలపై తీవ్ర ప్రభావం చూపింది. ముఖ్యంగా మాండలేలో భారీ భవనాలు, ఆధ్యాత్మిక, పర్యటక ప్రదేశాలతోపాటు అనేక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వంతెనలు కూలిపోవడం, రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతిన్న కారణంగా రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకాలు ఎదురవుతున్నాయి. దీంతో భారీ పరికరాలు లేకుండానే రంగంలోకి దిగిన స్థానికులు.. ఉత్త చేతులతోనే శిథిలాలను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**వీధుల్లోనే నిద్ర..**
రెండు రోజులుగా వరుస భూ ప్రకంపనలు మయన్మార్‌వాసులను హడలెత్తిస్తున్నాయి. వరుస ప్రకంపనల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందనే భయాలు స్థానికుల్లో నెలకొన్నాయి. దీంతో 15 లక్షల జనాభా ఉన్న మాండలేలో చాలావరకు ప్రజలు రాత్రి వేళల్లో వీధుల్లోనే నిద్రపోతున్నారు. ఆదివారం మధ్యాహ్నం 5.1 తీవ్రతతో మరోసారి భూకంపం రావడంతో స్థానికులు కలవరపాటుకు గురయ్యారు.

## వారిపై ఆశలు లేనట్లే - బ్యాంకాక్

థాయ్‌లాండ్‌లో 33 అంతస్తుల నిర్మాణ భవనం కుప్పకూలిన విషయం తెలిసిందే. అందులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, వారు బతికుండే అవకాశాలు చాలా తక్కువని బ్యాంకాక్ పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు బయటకు తీసిన వారిలో ఎవరూ ప్రాణాలతో లేరన్నారు. శిథిలాలను పూర్తిగా తొలగించేందుకు కనీసం రెండు నెలల సమయం పడుతుందన్నారు. ఇప్పటివరకు థాయ్‌లాండ్‌లో 17 మంది మరణించగా.. 32 మంది గాయాలపాలయ్యారు. అయితే, భారీ అంతస్తు కుప్పకూలిన ఘటనకు సంబంధించి అక్కడ పనిచేస్తున్న 83 మంది ఆచూకీ తెలియరాలేదని అధికారులు పేర్కొన్నారు.



## ఇంకా తప్పని ముప్పు.. 24 గంటల్లో 15 భూ ప్రకంపనలు

**నేపిడా:** శుక్రవారం సంభవించిన భారీ భూకంపం మయన్మార్ ను అతలాకుతలం చేసింది. నాటి భయం నుంచి అక్కడి ప్రజలు కోలుకోకముందే తిరిగి పలుమార్లు భూ ప్రకంపనలు సంభవించాయి. గడచిన 24 గంటల్లో మయన్మార్‌లో 15 సార్లు భూమి కంపించింది. దీంతో మయన్మార్‌కు ఇంకా భూ ప్రకంపనల ముప్పు తప్పలేదని శాస్త్రవేత్తలు అంటున్నారు.

గడచిన 24 గంటల్లో ప్రతి రెండు గంటలకు ఒకసారి భూమి కంపించడాన్ని శాస్త్రవేత్తలు(Scientists) గుర్తించారు. భూకంపం తర్వాత మయన్మార్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. దీంతో అక్కడి విషాదానికి సంబంధించిన పలు చిత్రాలు, వీడియోలు అందుబాటులోకి రావడం లేదు. భూకంపం తీవ్రతకు పలు భవనాలు, వంతెనలు కూలిపోయాయి. మయన్మార్‌లోని చారిత్రక అవా వంతెన కూడా భూకంపం తీవ్రతకు కూలిపోయింది. ఈ వంతెనను 1934లో నిర్మించారు.

ఇదేవిధంగా మయన్మార్‌లోని ప్రముఖ పగోడా ఆలయం కూడా కూలిపోయింది. ఈ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితా లో చోటు దక్కించుకుంది. ఈ ఆలయ నిర్మాణశైలి ఎవరినైనా ఇట్టే ఆకట్టుకుంటుంది. ఏడాది పొడవునా భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఇప్పుడు ఈ ఆలయం శిథిలమయ్యింది. మయన్మార్‌లో ఇప్పటికీ అంతర్యుద్ధం కొనసాగుతోంది. అటువంటి పరిస్థితిలో తాజాగా సంభవించిన భూకంపం మయన్మార్‌కు దెబ్బ మీద దెబ్బలా తయారయ్యింది. ఈ నేపథ్యంలో భారత్.. మయన్మార్‌కు అండగా నిలిచింది. బాధితులకు సహాయ సామాగ్రిని అందించేందుకు ఆపరేషన్ బ్రహ్మను ప్రారంభించింది.

# మోదీ పర్యటన వేళ.. 50 మంది నక్సలైట్ల లొంగుబాటు..!

మొదటి పేజీ తరువాయి

ఐదుగురిపై ఒక్కొక్కరికి రూ.లక్ష రివార్డు ఉంది. వీరి లొంగుబాటులో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ కీలక పాత్ర పోషించాయి'' అని పేర్కొన్నారు.

ఉద్యమాన్ని వదిలి జనజీవన స్రవంతిలో చేరేందుకు వీరికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని ఉన్నతాధికారి తెలిపారు. మరోవైపు, ప్రధాని మోదీ రూ.33, 700 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఆయన పర్యటన చేపట్టే కొన్ని గంటల ముందు ఈ లొంగుబాటు జరిగింది. గతేడాది ఆగస్టులో కూడా పెద్ద సంఖ్యలో (25 మంది) నక్సలైట్లు లొంగిపోయారు. ఐదుగురి తలలపై మొత్తంగా రూ.28లక్షల రివార్డు ఉంది. ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో మొత్తం 790కి పైగా మంది నక్సలైట్లు గతేడాది లొంగిపోయారని పోలీసులు తెలిపారు.



# 'ఒప్పందం కుదుర్చుకోండి..

## లేకపోతే బాంబు దాడులే!'.. ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

**అణు ఒప్పందం విషయంలో ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు చేశారు.**



**ఈ-కబురు:**
ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్వరాన్ని పెంచారు. ఒప్పందాన్ని కుదుర్చుకోని పక్షంలో.. ఇరాన్‌పై బాంబు దాడులకూ వెనుకాడబోమని హెచ్చరించారు. అణు ఒప్పందం విషయంలో అగ్రరాజ్యం ప్రత్యక్ష చర్చల ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రకటించిన వేళ ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

''ఒకవేళ అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు టెహ్రాన్ నిరాకరిస్తే.. బాంబు దాడులు తప్పవు. ఆ దేశం మునుపెన్నడూ ఎరుగని రీతిలో ఇవి జరుగుతాయి. అదేవిధంగా మరో విడత ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది'' అని ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ స్పష్టం చేశారు. అంతకుముందు పెజెష్కియాన్ మాట్లాడుతూ.. ''ఇరుపక్షాల మధ్య ప్రత్యక్ష చర్చల అవకాశాన్ని తిరస్కరించాం. అయితే.. పరోక్ష చర్చలకు దారులు తెరిచే ఉన్నాయి'' అని వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ పరోక్ష చర్చలకు అంగీకరిస్తారా? అనేదానిపై స్పష్టత లేదు.

ట్రంప్ మొదటి హయాంలో ఇరాన్‌తో సంబంధాలు అంతంత మాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి అనేక ఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. ''ఇరాన్‌తో ఒప్పందానికే ప్రాధాన్యం ఇస్తా. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయాలనుకోవడం లేదు. చర్చలకు వస్తారని ఆశిస్తున్నా. అలా చేయడమే వారికి ప్రయోజనకరం'' అని తెలిపారు.



రెండు ఫార్మా కంపెనీల

## విలీనానికి ఆమోదం

**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** కోహ్యాన్స్ లైఫ్‌సైన్సెస్‌ను తమ సంస్థలో విలీనం చేసుకునే ప్రతిపాదనకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఆమోదముద్ర వేసినట్లు సువెన్ ఫార్మా వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో విలీన ప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేస్తున్నట్లు కంపెనీ తెలిపింది.

దీనితో తమ ఉత్పత్తి సామర్థ్యాలు మరింతగా మెరుగుపడతాయని సువెన్ ఫార్మా చైర్మన్ వివేక్ శర్మ చెప్పారు. ఉమ్మడి సామర్థ్యాల దన్నుతో వచ్చే అయిదేళ్లలో 1 బిలియన్ డాలర్ల ఆదాయం స్థాయికి చేరుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందులో కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్, మాన్యుఫాక్చరింగ్ సేవల వాటా గణనీయంగా ఉంటుందని పేర్కొన్నారు.



బ్యాంక్ ఆఫ్ ఇండియాతో

## ప్రభుత్వరంగ బీమా సంస్థ టైఅప్

**న్యూఢిల్లీ:** ప్రభుత్వరంగ బీమా సంస్థ న్యూ ఇండియా అష్యూరెన్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ) వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యం కింద బ్యాంక్ ఇఫ్ ఇండియా కస్టమర్లకు న్యూ ఇండియా అష్యూరెన్స్ బీమా ఉత్పత్తులను ఆఫర్ చేయనుంది.

న్యూ ఇండియాకు చెందిన హెల్త్ ఇన్సూరెన్స్, మోటారు, వ్యక్తిగత ప్రమాద, హోమ్, వాణిజ్య ఇన్సూరెన్స్ ఉత్పత్తులను బీవోఐ కస్టమర్లు సులభంగా పొందొచ్చు. సమగ్రమైన బీమా ఉత్పత్తులను అందించేందుకు ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుందని బ్యాంక్ ఇఫ్ ఇండియా ఎండీ, సీఈవో రజనీష్ కర్ణాటక్ తెలిపారు.

ఈ ఒప్పందంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లకు బీమా ఉత్పత్తులు చేరువ అవుతాయని, నాణ్యమైన సేవలు, రక్షణ అందుతాయని న్యూ ఇండియా అష్యూరెన్స్ చైర్మన్, ఎండీ గిరిజా సుబ్రమణ్యం పేర్కొన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దేశవ్యాప్తంగా 5,200 శాఖలున్నాయి.



రూ. 1,460 కోట్ల షేర్లను

## అమ్మేసిన కేకేఆర్

**న్యూఢిల్లీ:** ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా కంపెనీ ప్రమోటర్, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ కేకేఆర్ తాజాగా జేబీ కెమికల్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్‌లో 5.8 శాతం వాటా విక్రయించింది. బల్క్‌డీల్ గణాంకాల ప్రకారం వీటి విలువ రూ. 1,460 కోట్లు. అనుబంధ సంస్థ టౌ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా ఒక్కో షేరుకి రూ. 1,625 సగటు ధరలో 89.83 లక్షలకుపైగా షేర్లను అమ్మివేసింది.

ఈ లావాదేవీ తదుపరి కేకేఆర్ వాటా 53.66 శాతం నుంచి 47.88 శాతానికి క్షీణించింది. కొటక్ మహీంద్రా ఎంఎఫ్ రూ. 200 కోట్లు వెచ్చించి 0.8 శాతం వాటాకు సమానమైన 12.3 లక్షల షేర్లు కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో జేబీ కెమికల్స్ షేరు ఎన్ఎస్ఈలో 6.2% పతనమై రూ. 1,604 వద్ద ముగిసింది.




# ఇండిగోకు రూ. 944 కోట్ల జరిమానా

**ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు ఆదాయపు పన్ను శాఖ రూ.944.20 కోట్ల జరిమానా విధించింది. భారతదేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో శనివారం ఈ ఆర్డర్‌ను అందుకుంది. పెనాల్టీ ఆర్డర్‌ను సంస్థ ఖండిస్తూ.. చట్టపరమైన చర్యలతోనే ముందుకు వెళ్తామని సవాలు చేసింది.**

ఆదివారం జరిగిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో.. ఆదాయపు పన్ను అథారిటీ తప్పుగా అర్థం చేసుకోవడం వల్ల ఈ జరిమానా విధించబడిందని ఇండిగో స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను కమిషనర్ (అప్పీల్స్) ముందు ఇండిగో చేసిన అప్పీల్ కొట్టివేయబడిందని అథారిటీ తప్పుగా భావించింది. అయితే అప్పీల్ ఇప్పటికీ క్రియాశీలంగా ఉంది. తీర్పు కూడా పెండింగ్‌లో ఉంది. ఈ ఆర్డర్ చట్ట పరిధిలోకి రాలేదని కంపెనీ వెల్లడిస్తూ.. ఈ జరిమానాను ఎదుర్కోవడానికి చట్టపరమైన పరిష్కారాలను అనుసరిస్తామని ఇండిగో స్పష్టం చేసింది.

ఆదాయపన్ను శాఖ ఇచ్చిన ఆర్డర్ వల్ల.. కంపెనీ ఆర్థిక, కార్యకలాపాలు లేదా మొత్తం వ్యాపార కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావాన్ని చూపదని ఇండిగో స్పష్టం చేసింది. ఇప్పటికే పలు ఆర్థిక సవాళ్ళను ఎదుర్కొంటున్న ఇండిగో ఇప్పుడు తాజాగా జరిమానాకు సంబంధించిన పెనాల్టీ ఆర్డర్‌ను అందుకుంది.

**విమానయాన సంస్థ ఇటీవల FY25 మూడవ త్రైమాసికంలో దాని నికర లాభంలో 18.6 శాతం క్షీణతను నమోదు చేసింది. ఆదాయాలు కూడా రూ.2,998.1 కోట్ల నుంచి రూ.2,448.8 కోట్లకు పడిపోయింది. నిర్వహణ ఖర్చులు పెరగడం కూడా ఆదాయం తగ్గడానికి కారణమైందని కంపెనీ వెల్లడించింది.**

ఫోన్‌పే రూ.696 క్యాష్ బ్యాక్..

# నిజమేనా?

**ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పేకి సంబంధించిన పోస్ట్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2025 సీజన్ ప్రమోషన్ క్యాంపెయిన్‌లో భాగంగా ఫోన్‌పే రూ.696 క్యాష్ బ్యాక్ ఆఫర్ చేస్తోందంటూ పలువురు సోషల్ మీడియా యూజర్లు ఓ పోస్ట్ పెట్టారు. అయితే దీన్ని ఫ్యాక్ట్ చెక్ చేయగా ఆ పోస్టు ఫేక్ అని, ఫోన్‌పే అలాంటి క్యాష్ బ్యాక్ ఆఫర్ ఏదీ ప్రకటించలేదని తేలింది.**

**అసలేముంది ఆ పోస్ట్‌లో?**

ఈ ఐపీఎల్ సీజన్లో ఫోన్‌పే రూ.696 క్యాష్‌బ్యాక్ ఆఫర్ చేస్తోందని 'ఐపీఎల్‌హబ్' అనే ఫేస్‌బుక్ యూజర్ మార్చి 22న పోస్ట్ చేశారు. ఈ ఆఫర్‌ను ఉపయోగించుకోవడానికి యూజర్ల కోసం రిజిస్ట్రేషన్ లింక్‌ను కూడా పోస్ట్‌లో పొందుపరిచారు. హిందీలో రాసిన ఈ పోస్టు సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతోంది. నిజమేనేమోనని చాలా మంది యూజర్లు దీన్ని షేర్ చేస్తుండటంతో వైరల్‌గా మారింది.







## రెండున్నరేళ్లలోనే 20 లక్షల క్రెడిట్ కార్డులు..

**న్యూఢిల్లీ:** సుమారు రెండున్నరేళ్ల స్వల్ప వ్యవధిలోనే 20 లక్షల పైచిలుకు టాటా న్యూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డులు జారీ అయ్యాయి. కొత్తగా జారీ అయిన కార్డుల్లో ఇవి సుమారు 13 శాతం వాటా దక్కించుకున్నట్లు టాటా న్యూ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రకటించాయి.

వివిధ ఉత్పత్తులు, సేవల కొనుగోళ్ల ద్వారా వచ్చే రివార్డు పాయింట్లన్నీ సమగ్రంగా అనుసంధానమవుతాయని పేర్కొన్నాయి. ఈ క్రెడిట్ కార్డుతో 10% వరకు ఆదా, ట్రావెల్.. ఫ్యాషన్ మొదలైన వాటి షాపింగ్‌లో ప్రత్యేక ప్రాధాన్యత తదితర ప్రయోజనాలను పొందవచ్చని టాటా డిజిటల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (ఫైనాన్షియల్ సర్వీసెస్) గౌరవ్ హజ్రతి తెలిపారు.

## ఇండియన్ రైల్వే ఒకరోజు సంపాదన ఎంతో తెలుసా?

**రోజుకు లక్షలమందిని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేస్తున్న ఇండియన్ రైల్వే గురించి దాదాపు అందరికీ తెలిసిందే. లెక్కకు మించిన ట్రైన్స్ దేశంలోని ప్రధాన భూభాగాలను కలుపుతూ ముందుకు సాగిపోతాయి. అయితే ఇంత పెద్ద నెట్‌వర్క్ కలిగిన భారతీయ రైల్వే రోజుకు ఎంత సంపాదిస్తుందో.. బహుశా చాలామందికి తెలుసుండకపోవచ్చు. ఈ కథనంలో ఆ వివరాలను తెలుసుకుందాం.**

భారతీయ రైల్వే తమ సేవలను అప్డేట్ చేయడానికి మాత్రమే కాకుండా.. ఆదాయాన్ని పెంచుకోవడానికి కూడా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూనే ఉంది. ఇందులో భాగంగానే కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం.. రవాణా కోసం ప్రత్యేక కారిడార్ల నిర్మాణం చేపట్టడం వంటివి చేస్తోంది.



**ఇండియన్ రైల్వే రోజుకు ఎంత ఆదాయం గడిస్తుంది అన్న ప్రశ్నకు.. రూ. 400 కోట్లు అని సమాధానం వస్తోంది. అంటే భారతీయ రైల్వే నెలకు రూ. 12వేల కోట్లు సంపాదిస్తున్నమాట. రైల్వేలు కేవలం ప్రజా రవాణాకు మాత్రమే కాకుండా.. సరుకు రవాణా చేయడానికి కూడా విరివిగా ఉపయోగపడుతున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం సరుకును పంపించాలనుకునే కస్టమర్లు ట్రైన్ల ద్వారానే సరుకు రవాణా చేస్తారు.**

సరుకు రవాణా రైళ్ల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు, ప్యాసింజర్ రైళ్ల ద్వారా వచ్చే ఆదాయం కూడా రైల్వేలకు చాలా ముఖ్యమైనది. రైల్వేలు ప్రతిరోజూ వేలాది ప్యాసింజర్ రైళ్లను నడుపుతున్నాయి. రైల్వేలు స్క్రాప్ అమ్మకాలు వంటి ఇతర వనరుల నుంచి కూడా ఆదాయాన్ని సంపాదిస్తాయి. పీఐబీ డేటా ప్రకారం, 2223 ఆర్థిక సంవత్సరంలో భారతీయ రైల్వేలు సరుకు రవాణా ద్వారా రూ.1,60,158 కోట్లు ఆర్జించినట్లు తెలుస్తోంది.

భారతీయ రైల్వేలు ప్రపంచంలోని టాప్ 5 అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో ఒకటి. ఇండియన్ రైల్వే 7,308 కంటే ఎక్కువ స్టేషన్లను కలిగి.. రోజుకు 20 మిలియన్లకు పైగా ప్రయాణికులను తరలిస్తోంది. ప్రకటనలు, ప్లాట్‌ఫామ్ టికెట్స్ ద్వారా కూడా ఇండియన్ రైల్వే డబ్బు సంపాదిస్తూ.. భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోంది.

# విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ కాంబో ఫిక్స్: షూటింగ్ ఎప్పుడంటే?

**విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా తెరకెక్కించనున్నారు. అధికారిక ప్రకటన తాజాగా వెలువడింది.**

**ఇంటర్నెట్ డెస్క్:** పూరి జగన్నాథ్ తదుపరి సినిమా విషయంలో ఇటీవల వచ్చిన రూమర్స్ నిజమయ్యాయి. కోలీవుడ్ నటుడు విజయ్ సేతుపతి హీరోగా జగన్నాథ్ సినిమా తెరకెక్కించన్నట్టు నిర్మాణ సంస్థ పూరి కనెక్ట్స్ ప్రకటించింది. ఉగాది సందర్భంగా ఆదివారం ఈ వివరాలు వెల్లడించింది. ఈ పాన్ ఇండియా మూవీ షూటింగ్ జూన్‌లో ప్రారంభమవుతుందని, మరిన్ని అప్‌డేట్స్ త్వరలో ఇస్తామని పేర్కొంది.

'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు పూరి జగన్నాథ్‌కు ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. దీంతో, సూపర్ హిట్టే లక్ష్యంగా పూరి తదుపరి సినిమా కోసం బిజీగా ఉన్నారని, విజయ్ సేతుపతి హీరోగా తెరకెక్కించనున్నారని ఇటీవల వార్తలొచ్చాయి. వాటికి చెక్ పెడుతూ నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకి 'బెగ్గర్' టైటిల్ పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. పలు డబ్బింగ్ సినిమాలతోపాటు 'సైరా', 'ఉప్పెన' తదితర చిత్రాల్లోని విభిన్న పాత్రలతో సేతుపతి తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. ఈ ఊహించని కాంబినేషన్‌పై సినీ ప్రియులు నెట్టింట పోస్టులు పెడుతున్నారు. టీమ్‌కి ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు.







# బర్త్ డేకి మిస్.. శ్రీరామనవమికి రిలీజ్

**రామ్ చరణ్ కొత్త సినిమాకు పెద్ది అనే టైటిల్ ఫిక్స్ చేశారు. తాజాగా ఇతడి పుట్టినరోజు సందర్భంగా రెండు పోస్టర్స్ రిలీజ్ చేసి మూవీ ఎంత రస్టిక్ గా ఉండబోతుందో చెప్పకనే చెప్పారు. అయితే పోస్టర్స్ తో సంతృప్తి పడని ఫ్యాన్స్.. గ్లింప్స్ ఎప్పుడొస్తుందా అని వెయిట్ చేస్తున్నారు. ఇప్పుడు దానిపై క్లారిటీ వచ్చేసింది.**

**(ఇదీ చదవండి: 'మ్యాడ్ స్క్వేర్'కి ఊహించని కలెక్షన్స్)**

బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ విలేజ్ బ్యాక్ డ్రాప్ మూవీకి ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. కొన్నాళ్ల క్రితం ఛాతీనొప్పి రావడంతో బెడ్ రెస్ట్ తీసుకున్నాడు. దీంతో పుట్టినరోజున గ్లింప్స్ ఉండకపోవచ్చని అనుకున్నారు. అలానే జరిగింది. శ్రీరామనవమి రోజున గ్లింప్స్ వీడియో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. బహుశా గ్లింప్స్ వీడియోలో రామ్ చరణ్ క్యారెక్టర్ తో పాటు రిలీజ్ తేదీపై కూడా క్లారిటీ ఇచ్చే అవకాశముంది. వచ్చే ఏడాది మార్చి 27న అనుకుంటున్నారు. కానీ మరి అది నిజమో కాదో చూడాలి. ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్ కాగా కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపిస్తారు

# ఒక్క హిట్.. కోటికి ఎగబాకిన వైష్ణవి చైతన్య పారితోషికం

తారల తలరాతలు మార్చడానికి ఒకే ఒక్క సినిమా చాలు. హిట్ పడ్డాక ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. రెమ్యునరేషన్ పెరుగుతూనే ఉంటుంది. అయితే ఆ హిట్ కోసం తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య ( చాలా కాలమే ఎదురు చూసింది. కెరీర్ ప్రారంభంలో 'లవ్ ఇన్ 143 అవర్స్' 'ది సాఫ్ట్‌వేర్ డెవలపర్' 'అరెరె మానస' 'మిస్సమ్మ' వంటి షార్ట్ ఫిల్మ్స్ తో నటిగా గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి... అటు తర్వాత 'అల వైకుంఠపురములో' 'వరుడు కావలెను' వంటి క్రేజీ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసే అవకాశం దక్కించుకున్నారు. ఆ సినిమాల్లో చేసినవి చిన్న పాత్రలే అయినప్పటికీ వాటితో కూడా యూత్ ను మెప్పించారు.అందువల్ల 'బేబీ' సినిమాలో వైష్ణవికి మెయిన్ హీరోయిన్ ఛాన్స్ వరించింది.ఆ ఒక్క చిత్రమే ఈ తెలుగమ్మాయి జీవితాన్ని మార్చేసింది.

ఆ చిత్రంలో యూత్ లోనే కాదు.. ఫ్యామిలీ ఆడియన్స్ లో కూడా బోలెడంత క్రేజ్ సంపాదించుకున్నారు వైష్ణవి. ఇప్పుడు ఆమె నటిస్తున్న 'జాక్' సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఇందులో ఆమె ద్విపాత్రాభినయంతో అలరించనున్నారు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని 'శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర' బ్యానర్ పై అగ్ర నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ఈ చిత్రం విడుదల కానుంది. దీంతో పాటు '90's ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' వెబ్ సిరీస్ కి సీక్వెల్ గా రూపొందుతున్న సినిమాలో కూడా ఆనంద దేవరకొండ సరసన హీరోయిన్ గా నటించనున్నారు వైష్ణవి. 'సితార ఎంటర్టైన్మెంట్స్' బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ నాగవంశీ ఈ సినిమాని నిర్మించబోతున్నారు. ఇలా 2 పెద్ద బ్యానర్లలో మెయిన్ హీరోయిన్ గా చేస్తూ బిజీగా గడుపుతున్నారు

# ప్రియదర్శిని చూసి అది ఉంటుందనుకున్నా: కోర్ట్ మూవీపై మెగాస్టార్ ప్రశంసలు

చిన్న సినిమా అయినా సరే కంటెంట్ కింగ్ అనే విషయం మరోసారి రుజువైంది. ఆ మాటను ఇటీవల విడుదలైన కోర్ట్ మూవీ మరోసారి స్పష్టం చేసింది. ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరెకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. తొలిరోజే పాజిటివ్ టాక్ రావడంతో ఊహించిన దానికంటే అధికంగా వసూళ్లు రాబట్టింది. అంతేకాకుండా ఈ మూవీపై పలువురు టాలీవుడ్ అగ్ర సినీతారలు ప్రశంసలు కురిపించారు.

తాజాగా ఈ మూవీ టీమ్‌ను మెగాస్టార్ చిరంజీవి అభినందించారు. కోర్ట్ మూవీ టీమ్‌ను తన ఇంటికి ఆహ్వానించిన చిరు.. సినిమా తెరకెక్కించిన తీరుపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో ప్రియదర్శి ఉండడంతో కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందని భావించానని అన్నారు. కానీ ఈ కథను చాలా స్ట్రైట్‌గా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లారని మెగాస్టార్ కొనియాడారు. ఈ సినిమాలో శివాజీ చాలా క్రూయల్‌గా నటించారని.. రోషన్, శ్రీదేవి అద్భుతంగా చేశారని చిరంజీవి ప్రశంసించారు. ఈ సందర్భంగా చిరంజీవితో ప్రియదర్శి కాసేపు సినిమా కాన్సెప్ట్ గురించి వివరించారు. దాగూరు మూవీ తర్వాత అంతలా చర్చించుకున్న సినిమా ఇదేనని ప్రియదర్శి అన్నారు. కాగా.. ఈ సినిమాకు రామ్ జగదీశ్ దర్శకత్వం వహించారు.

# జాన్వీ కపూర్ ర్యాంప్ వాక్.. ముద్దుపెట్టిన ఆమె ఎవరో తెలుసా?

బాలీవుడ్ భామ, శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గ్లామర్ విషయానికొస్తే హీరోయిన్లలో ఓ మెట్టు ముందు వరుసలో ఉంటుంది. గతేడాది దేవర మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ.. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన పెద్ది సినిమాలో కనిపించనుంది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఇటీవల చెర్రీ బర్త్ డే సందర్భంగా రివీల్ చేశారు.

అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ ఫ్యాషన్ షో మెరిసింది. తన ర్యాంప్‌వాక్‌తో అభిమానులను కట్టిపడేసింది. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఈ ర్యాంప్ వాక్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన బాలీవుడ్ బ్యూటీ ఈ షోకు హాజరైన ఓ పెద్దావిడను ఆలింగనం చేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో జాన్వీ కపూర్‌కు అప్యాయంగా ముద్దు పెట్టిన ఆమె ఎవరు? అంటూ నెటిజన్స్ తెగ ఆరా తీస్తున్నారు.







## అనికేత్ హాఫ్ సెంచరీ.. స్టార్క్‌కు 5 వికెట్లు.. సన్‌రైజర్స్ హైదరాబాద్ 163 ఆలౌట్



**ఐపీఎల్ 2025లో భాగంగా దిల్లీ క్యాపిటల్స్ తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడుతోంది.**

**విశాఖపట్నం:** ఐపీఎల్ 2025లో భాగంగా దిల్లీ క్యాపిటల్స్ తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడుతోంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. 18.4 ఓవర్లలో 163 పరుగులకు ఆలౌటైంది. ఆరంభంలో వరుసగా వికెట్లు కోల్పోయిన హైదరాబాద్ తక్కువ పరుగులకే పరిమితమయ్యేలా కనిపించింది. అనికేత్ వర్మ (74; 41 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో మెరిశాడు. హెన్రిచ్ క్లాసెన్ (32; 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), ట్రావిస్ హెడ్ (22) పరుగులు చేశాడు. దిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 5 వికెట్లతో ఆకట్టుకున్నాడు. కుల్‌దీప్ యాదవ్ 3, మోహిత్ శర్మ ఒక వికెట్ పడగొట్టారు.

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్‌కు తొలి ఓవర్‌లోనే షాక్ తగిలింది. అభిషేక్ శర్మ (1) అనవసరంగా రనౌట్ అయ్యాడు. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్లో తొలి బంతికి ఇషాన్ కిషన్ (2) స్టబ్స్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అదే ఓవర్లో మూడో బంతికి నితీశ్ రెడ్డి (0) అక్షర్ పటేల్‌కు చిక్కాడు. నిలకడగా ఆడుతున్న ట్రావిస్ హెడ్‌నిని స్టార్క్ తన మరుసటి ఓవర్‌లో తొలి బంతికే వెనక్కిపంపాడు. దీంతో సన్‌రైజర్స్ 37 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్లాసెన్, అనికేత్ వర్మ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. స్టార్క్ బౌలింగ్‌లో క్లాసెన్ వరుసగా సిక్స్, ఫోర్ బాదాడు. విప్రాజ్ నిగమ్ వేసిన ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో 16 పరుగులు రాగా.. అనికేత్ ఫోర్, సిక్సర్ రాబట్టాడు.

అక్షర్ వేసిన ఎనిమిదో ఓవర్‌లో అనికేత్ వరుసగా సిక్స్‌లు కొట్టాడు. 10 ఓవర్లకు సన్‌రైజర్స్ 105/4తో నిలవడంతో 200కుపైగా స్కోరు చేసేలా కనిపించింది. అయితే, నిలకడగా ఆడుతున్న క్లాసెన్‌ను విప్రాజ్ వెనక్కి పంపడంతో 77 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అభినవ్ మనోహర్ (4)ని కుల్‌దీప్ యాదవ్ ఔట్ చేశాడు. మరోవైపు, అనికేత్ 34 బంతుల్లో అర్ధ శతకం అందుకున్నాడు. పాట్ కమిన్స్ (2)ని కూడా కుల్‌దీప్ వెనక్కి పంపాడు. అనంతరం అక్షర్ బౌలింగ్‌లో అనికేత్ వరుసగా ఒక ఫోర్, రెండు సిక్స్‌లు బాదాడు. అనికేత్ జోరుకు కుల్‌దీప్ చెక్ పెట్టాడు. బౌండరీ లైన్ వద్ద జేక్ ఫ్రేజర్ గాల్లోకి ఎగిరి అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో అతను వెనుదిరిగాడు. ముల్డర్ (9),హర్షల్ పటేల్ (5)ని ఔట్ చేసి స్టార్క్ ఐదు వికెట్ల ఘనత అందుకున్నాడు.



## షేన్‌వార్న్ మరణం కేసులో కొత్తకోణం.. ఘటనా స్థలంలో 'ఆ ఔషధాలు'!

**థాయ్‌లాండ్‌లో ఓ విల్లాలో వార్న్ చనిపోగా.. అందుకు గుండెపోటు కారణమని భావించారు. దీనికి సంబంధించి తాజాగా ఓ కీలక విషయం తెరపైకి వచ్చింది.**

ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం షేన్ వార్న్ మరణం కేసులో కొత్త కోణం వెలుగు చూసింది. థాయ్‌లాండ్‌లో ఓ విల్లాలో వార్న్ చనిపోగా.. అందుకు గుండెపోటు కారణమని భావించారు. దీనికి సంబంధించి తాజాగా ఓ కీలక విషయం తెరపైకి వచ్చింది. ఆ విల్లా నుంచి ఓ 'వస్తువు'ను తొలగించినట్లు బ్రిటన్ మీడియా సంస్థ డైలీ మెయిల్ సంచలన కథనం ప్రచురించింది. లైంగిక సామర్థ్యానికి సంబంధించిన ఓ ఔషధ బాటిల్ ఘటనా స్థలంలో లభ్యమైందని, దాన్ని అక్కడనుంచి తొలగించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించినట్లు తెలిసింది.

వార్న్ చనిపోయిన సమయంలో ఘటనా స్థలానికి వెళ్లిన ఓ సీనియర్ పోలీసు అధికారి ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. ''ఘటనా స్థలానికి వెళ్లగా.. అక్కడ ఓ ఔషధ బాటిల్‌తో పాటు వాంతులు, రక్తపు మరకలు కనిపించాయి. ఆ మాత్రలను అక్కడ నుంచి తొలగించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. మేం వాటిని మాత్రం తొలగించాం. అయితే, ఆ మాత్రలను వార్న్ ఎంత మోతాదులో తీసుకున్నాడనే విషయం తెలియదు. ఆ సమయంలో ఇది సున్నితమైన అంశం'' అని పేర్కొన్నాడు. దీనిని 'కప్పిపుచ్చే' వ్యవహారంలో ఆస్ట్రేలియాకు చెందిన సీనియర్ అధికారుల పాత్ర ఉండవచ్చని అన్నాడు. వారి దేశానికి చెందిన ప్రముఖుడు ఈ స్థితిలో చనిపోయాడన్న విషయాన్ని బయటకు చెప్పకుండా ఉండేందుకు అలా చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు.

థాయ్‌లాండ్‌లోని కోహ్ సమూయి ద్వీపంలోని విల్లాలో షేన్‌వార్న్ 2022 మార్చి 4న హఠాన్మరణం చెందారు. ఆ వార్త ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఆవేదనకు గురిచేసింది. అయితే, షేన్‌వార్న్ తన విల్లాలో అచేతనంగా పడి ఉన్నారని, వైద్య బృందం ఎంతగా ప్రయత్నించినా ఆయన ప్రాణాలు కాపాడలేకపోయారని అతడి సిబ్బంది అప్పట్లో వెల్లడించారు. వార్న్ మరణానికి గుండెపోటు కారణమై ఉండొచ్చని భావిస్తున్నామని చెబుతూ.. వారి కుటుంబం గోప్యతను కోరుకుంటోందని చెప్పారు. అయితే, స్థానిక ఆసుపత్రి ఇచ్చిన పోస్టుమార్టం నివేదికలో మాత్రం వార్న్‌ది సహజ మరణమని, నేరపూరిత కోణం కనిపించలేదని పేర్కొంది.

# సన్‌రైజర్స్‌ను చిత్తు చేసిన దిల్లీ క్యాపిటల్స్

**ఐపీఎల్ 2025లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.**

ఐపీఎల్ 2025లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 18.4 ఓవర్లలో 163 పరుగులకు ఆలౌటైంది. ఈ టార్గెట్‌ని దిల్లీ 16 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ ఫాఫ్ డుప్లెసిస్ (50; 27 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడి అర్ధ శతకం బాదేయగా.. మరో ఓపెనర్ జేక్ ఫ్రేజర్ (38; 32 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. కేఎల్ రాహుల్ (15; 5 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. అభిషేక్ పొరెల్ (34*; 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), ట్రిస్టన్ స్టబ్స్ (21*; 14 బంతుల్లో 3 ఫోర్లు) మెరిశారు. హైదరాబాద్ బౌలర్లలో జీషాన్ అన్సారీ మూడు వికెట్లు పడగొట్టాడు.

లక్ష్యఛేదనలో దిల్లీ ఆరంభంలో నెమ్మదిగా ఆడి క్రమంగా దూకుడు పెంచింది. షమి వేసిన మూడో ఓవర్‌లో 15 రన్స్ రాగా.. డుప్లెసిస్ వరుసగా సిక్స్, ఫోర్ బాదాడు. అనంతరం డుప్లెసిస్, ఫ్రేజర్ నిలకడగా బౌండరీలు సాధించడంతో పవర్ ప్లే ముగిసేసరికి దిల్లీ 52/0తో పటిష్టస్థితిలో నిలిచింది. కమిన్స్ వేసిన ఏడో ఓవర్‌లో డుప్లెసిస్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టాడు. జీషాన్ అన్సారీ ఒకే ఓవర్లో ఓపెనర్లిద్దరినీ పెవిలియన్‌కు పంపాడు. జీషాన్ వేసిన 10 ఓవర్‌లో తొలి బంతికి డుప్లెసిస్.. ముల్డర్‌కు క్యాచ్ ఇచ్చాడు. తర్వాత అదే ఓవర్‌లో వరుసగా 4,4,6 బాదేసిన ఫ్రేజర్ చివరి బంతికి బౌలర్‌కే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పటికే దిల్లీ 100 పరుగులకే చేరువైంది. అనంతరం క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్.. షమి బౌలింగ్లో వరుసగా 4,6,4 కొట్టాడు. దూకుడుగా ఆడుతున్న రాహుల్‌ని జీషాన్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. అభిషేక్ పొరెల్, స్టబ్స్ దూకుడుగా ఆడి జట్టుకు భారీ విజయాన్ని అందించారు.



**టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్‌కు ఆరంభంలో వరుస షాక్‌లు తగిలాయి. అభిషేక్ శర్మ (1), ఇషాన్ కిషన్ (2), నితీశ్ రెడ్డి (0), ట్రావిస్ హెడ్ (22) నిరాశపర్చారు. దీంతో హైదరాబాద్ 37 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో అనికేత్ వర్మ (74; 41 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో ఆదుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ (32; 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు)పరుగులు చేశాడు. దిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ (5/35) ఆకట్టుకున్నాడు. కుల్‌దీప్ యాదవ్ 3, మోహిత్ శర్మ ఒక వికెట్ పడగొట్టారు.**



# బౌలింగ్‌లో అదరగొట్టిన హసరంగ.. చెన్నై ఓటమి.. రాజస్థాన్ బోణీ

**ఐపీఎల్ 18వ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ బోణీ కొట్టింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో గెలుపొందింది.**

ఐపీఎల్ 18లో రాజస్థాన్ రాయల్స్ బోణీ కొట్టింది. చెన్నై సూపర్‌కింగ్స్ తో జరిగిన పోరులో ఆ జట్టు 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 182/9 పరుగులు చేసింది. నితీశ్ రాణా (81; 36 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లు) అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. అనంతరం 183 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సీఎస్కే నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 176 పరుగులకే పరిమితం అయింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (63; 44 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధశతకంతో చెలరేగాడు. ఓపెనర్ రచిన్ రవీంద్ర తొలి ఓవర్‌లోనే డకౌట్‌గా వెనుదిరిగాడు. రాహుల్ త్రిపాఠి (23; 19 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (18; 10 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), ధోనీ (16; 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), విజయ్ శంకర్ (9) పరుగులు చేశారు.

చివరి రెండు ఓవర్లలో చెన్నై విజయ సమీకరణం 39 పరుగులు కాగా.. తొలి బంతికి ధోనీ బౌండరీ రాబట్టాడు. తర్వాత రెండు బంతులకు సింగిల్స్ వచ్చాయి. నాలుగో బంతికి ధోనీ సిక్స్ కొట్టాడు. ఐదో బంతికి సింగిల్. ఆరో బంతికి జడేజా సిక్స్ బాదడంతో చెన్నై గెలుపు సమీకరణం 6 బంతుల్లో 20 పరుగులుగా మారింది. చివరి ఓవర్ వేసిన సందీప్ శర్మ తొలి బంతికే ధోనీని ఔట్ కావడంతో చెన్నై ఆశలు ఆవిరయ్యాయి. రాజస్థాన్ బౌలర్లలో వానిందు హసరంగ (4/35) విజృంభించాడు. జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ తలో వికెట్ తీశారు. చెన్నైకి ఇది వరుసగా రెండో ఓటమి.

తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. వన్‌డౌన్ బ్యాటర్ నితీశ్ రాణా భారీ ఇన్నింగ్స్ ఆడాడు. రియాన్ పరాగ్ (37; 28 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు శాంసన్ (20; 16 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), హెట్‌మయర్ (19; 16 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) పరుగులు చేశారు. యశస్వి జైస్వాల్ (4), ధ్రువ్ జురెల్ (3), వానిందు హసరంగ (4) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, మతీశా పతిరన తలో రెండు, అశ్విన్, జడేజా ఒక్కో వికెట్ తీశారు.

పతిరన బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన నితీశ్.. అశ్విన్ వేసిన 12 ఓవర్‌లో వరుసగా సిక్స్, ఫోర్ బాదేసి సెంచరీ చేసేలా కనిపించాడు. కానీ, తర్వాతి బంతికి భారీ షాట్ ఆడేందుకు ముందుకు వచ్చి స్టంపౌట్ అయ్యాడు. అక్కడి నుంచి చెన్నై బౌలర్లు కట్టడి చేయడంతోపాటు వరుసగా వికెట్లు పడ్డాయి. ధ్రువ్ జురెల్.. నూర్ అహ్మద్ బౌలింగ్‌లో పతిరనకు క్యాచ్ ఇవ్వగా.. హసరంగను జడేజా పెవిలియన్‌కు పంపాడు. పరాగ్‌ను పతిరన సూపర్ యార్కర్‌తో క్లీన్‌బౌల్డ్ చేశాడు. జోఫ్రా ఆర్చర్ (1)ను ఖలీల్ అహ్మద్ ఔట్ చేశాడు. కుమార్ కార్తికేయ (1) రనౌట్ అయ్యాడు. చివరి ఓవర్‌లో హెట్‌మయర్‌ని పతిరన వెనక్కి పంపాడు.



## దంచికొట్టిన నితీశ్..

**ఖలీల్ అహ్మద్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మొదటి బంతికే బౌండరీ బాది ఊపు మీద కనిపించిన జైస్వాల్.. అదే ఓవర్‌లో మూడో బంతికి అశ్విన్‌కు చిక్కాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నితీశ్ ఆరంభం నుంచే ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఖలీల్ బౌలింగ్ ఫోర్‌తో ఖాతా తెరిచిన నితీశ్.. ఓవర్టన్, అశ్విన్‌ను లక్ష్యంగా చేసుకుని చెలరేగాడు. ఓవర్టన్ వేసిన తొలి రెండు ఓవర్లలో మూడు ఫోర్లు, ఒక సిక్స్ బాదాడు. అశ్విన్ వేసిన ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో వరుసగా 6,6,4 బాదేశాడు. ఖలీల్ వేసిన ఆరో ఓవర్‌లో రెండు బౌండరీలు, ఓ సిక్స్ రాబట్టాడు. ఈ క్రమంలో 21 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నాడు. నిలకడగా ఆడుతున్న శాంసన్‌ను నూర్ అహ్మద్ వెనక్కి పంపాడు. అనంతరం కూడా నితీశ్ జోరు కొనసాగించాడు.**